## ఐఎన్‌టియూసి ఏరియా వైస్ ప్రెసిడెంట్

# రజాక్‌కు ఘన సత్కారం

**కొత్తగూడెం, ఫిబ్రవరి07(కెరటం ప్రతినిధి)**

ఐ.ఎన్.టి.యు.సి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్‌గా నూతనంగా ఎన్నుకోబడిన ఎండి రజాక్‌ని సత్తుపల్లి ఐ.ఎన్.టి.యు.సి నాయకులు తీగల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో సత్తుపల్లి జె.వి.ఆర్ ఓసిపి, జె.వి.ఆర్ సి.హెచ్.పి, కిష్టారం ఓసిపి నాయకులు, ఉద్యోగస్తులు బుధవారం పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో సత్తుపల్లి ఐ.ఎన్.టి.యు.సి నాయకులు, కార్యకర్తలు శ్రేయోభిలాషులు రజాక్‌కు కొత్తగూడెం ఏరియా ఐ.ఎన్.టి.యు.సి బాధ్యతలు అప్పజెప్పినందుకు ఆనందాన్ని వ్యక్త పరిచారు. క్రమశిక్షణ అంకితభావం కొత్తగూడెం ఏరియా కార్మిక సమస్యలపై అవగాహన కలిగి ఉండి ట్రేడ్ యూనియన్‌లో ఎంతో అనుభవం ఉన్న రజాక్‌కి ఏరియా వైస్ ప్రెసిడెంట్‌గా నియమించిన ఐ.ఎన్.టి.యు.సి ప్రెసిడెంట్ డాక్టర్ సంజీవరెడ్డి, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐ.ఎన్.టి.యు.సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్‌కు ధన్యవాదములు తెలిపారు.






ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియా కార్మికులకు ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి పరిష్కరిస్తానని, ఐఎన్టీయూసీ యూనియన్ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి నాయకులు తీగల క్రాంతి కుమార్, నాగేశ్వరరావు, కే.వెంకటేశ్వరరావు, ఖాజామొయినుద్దీన్, రఫీ, నరేందర్, కిషన్ రావు, డి.లింగమూర్తి, రత్నాకర్, ఆజాద్, రామ్ చందర్, అఫ్రోజ్, మహేష్, దాసరి శ్రీనివాస్, లింగమూర్తి, రాములు, సంజీవ రావు, కల్వల శ్రీనివాస్, సత్యనారాయణ, డేవిడ్ రాజు, జనగం శ్రీనివాస్ ఇతరులు పాల్గొన్నారు.

**సివిల్ డిపార్ట్మెంట్ రుద్రంపూర్‌లో..**

సివిల్ డిపార్ట్మెంట్ రుద్రంపూర్ నందు ఐఎన్‌టియూసి అధినాయకత్వం ఆల్ ఇండియా ఐఎన్టిసి అధ్యక్షులు సంజీవరెడ్డి, జనక్ ప్రసాద్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో మహమ్మద్ రజాక్‌ని ఏరియా వైస్ ప్రెసిడెంట్‌గా నియమించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ వైస్ ప్రెసిడెంట్‌ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రజాక్ మాట్లాడుతూ ఐఎన్‌టియూసి యూనియన్, కాంగ్రెస్ ప్రభుత్వం సహకారంతో కార్మికులకు అన్ని వేళలో అందుబాటులో ఉంటూ కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని, ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడానికి కృషి చేస్తామని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుబ్బల భాస్కర్, తెలుగు వెంకటేశ్వర్లు, కరుణాకర్, మంగ రమేష్, శ్రీ పాల్, ఎస్ మోహన్ రావు, కమల్, జల్లి కిరణ్, విజయ్, నాగేందర్, పరంజ్యోతి, రంగినేని, కొమరయ్య, దశరాజు, లెనిన్ బాబు, అమర్లాల్, మల్లికార్జున్, రాజేందర్, శివరాం తదితరులు పాల్గొన్నారు.



## రూ.10వేల ఆర్థిక సాయం

**కొత్తగూడెం, ఫిబ్రవరి07(కెరటం ప్రతినిధి)**

చాతకొండలోని అమాలి కాలని నివాసి కారింగుల రాజు దశదిన కార్యక్రమానికి తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్(టిఏడియూ) ఆధ్వర్యంలో జీవి మాల్ వారి ఆర్థిక సహాయంతో మేనేజర్ యూసఫ్ సమక్షంలో రాజు కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా కో కన్వీనర్ మర్రి కృష్ణ మాట్లాడుతూ వీరి కుటుంబానికి యూనియన్ తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఇంతటి సహాయాన్ని అందించిన జీవి మాల్ మేనేజ్మెంట్ డైరెక్టర్‌కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. పట్టణ అధ్యక్షుడు చింతపండు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ధర్మపురి నరేష్ మర్రి కృష్ణ లకావత్ రమేష్ ఎం మాధవరావు మాటేటి వెంకట్ చింతపండు శ్రీకర్, ఎస్కే జానీ తదితరులు పాల్గొన్నారు.



## సబ్జిమండి నుండి అయోధ్యకు..

**వందలాదిగా తరలి వెళ్ళిన రామ భక్తులు.**

**హైదరాబాద్, ఫిబ్రవరి07(కెరటం ప్రతినిధి)**

బుధవారం రోజున సబ్జిమండి గంగాపరమేశ్వరి ఆలయం నుండి సుమారుగా 300 మంది రామ భక్తులు అయోధ్య దర్శనానికి బయలు దేరారు. ఈ సందర్భంగా కరసేవకులు జి.శివరత్నం, స్థానిక గంగపుత్ర సంఘం అధ్యక్షులు ఏ.విజయ్ కిషోర్‌తో కలిసి రామ భక్తులు దేవాలయంలో పూజలు ముగించుకుని, రామ భజనలు చేస్తూ ఊరేగింపుగా బయలు దేరడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి సారథ్యం వహిస్తున్న కట్ట నర్సింగ్ గారు మాట్లాడుతూ ఈ యొక్క అవకాశం లభించినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. బస్తీ ప్రముఖులు దోర్తుల శ్రీనివాస్ , గాండ్ల నిరంజన్ బాబు, మామిడి శివకుమార్ ఈ బృందంతో బయలు దేరడం జరిగింది. బస్తీ ప్రజలుకూడ అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## నేటి నుంచి అమృత హాస్పిటల్‌లో

# మెగా హెల్త్ క్యాంప్


- **ఫ్రీ కన్సల్టేషన్‌తో పాటు అతి తక్కువ ధరలకే రోగనిర్ధరణ పరీక్షలు**
- **రోగులు, ఆరోగ్య సమస్యలు లేని వారు కూడా సద్వినియోగం చేసుకోవచ్చు**
- **అమృత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్ బాబూరావు, ఎండి-ఛెస్ట్**

**కొత్తగూడెం, ఫిబ్రవరి07(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెంలోని అమృత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు మూడు రోజుల పాటు అనగా నేటి నుంచి ఈ నెల 10వ తేదీ వరకు ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌ని నిర్వహిస్తున్నట్లు అమృత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్ బాబూరావు, ఎండి-ఛెస్ట్ తెలియచేశారు. ఈ మేరుకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబురావు మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాసులకు కార్పొరేట్




స్థాయి వైద్యం అతి తక్కువ ఖర్చుతో చేరువ చేయాలన్న సంకల్పంతో అమృత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో 24/7 వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. అత్యాధునిక వైద్య సదుపాయాలతో గత ఐదేండ్లలో ఉభయ ఖమ్మం జిల్లాల్లో అత్యధిక రికవరీ నమోదు చేసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాసుల మన్ననలు పొందిన ఏకైక ఆస్పత్రి అమృత మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ అని తెలిపారు. నేటి నుంచి మూడు రోజుల పాటు నిర్వహించే మెడికల్ క్యాంపులో అతి తక్కువ ఖర్చులో రోగనిర్ధరణ పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. ఉచిత కన్సల్టేషన్ కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ క్యాంపులో ప్రత్యేకంగా చిన్నారులకు సిబిపి, టిఎస్‌హెచ్, సీఆర్‌పి, బ్లడ్ గ్రూపింగ్ వంటి రూ.1500 విలువ గల పరీక్షలు కేవలం రూ.299లకే చేస్తున్నామని తెలిపారు. పెద్ద వారికి సీబిపి, ఎల్ఎఫ్‌టి, ఆర్ఎఫ్‌టి, లిపిడ్ ప్రొఫైల్, ఆర్‌బిఎస్, ఎఫ్‌బిఎస్, పిఎల్‌బిఎస్, హెచ్‌బిఏ1సి, టిఎస్‌హెచ్, ఎలక్ట్రోలైట్స్, సీఆర్‌పి, ఏఈసీ, బ్లడ్ గ్రూపింగ్, ఈసీజి, ఛెస్ట్ ఎక్స్ రే వంటి రూ.5500 విలువ గల పరీక్షలు కేవలం రూ.999లకే చేస్తున్నామని తెలిపారు. అంతేకాదు మందులపై కూడా 15శాతం రాయితీ కల్పిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని రోగులు, ఆరోగ్య సమస్యలు లేని వారు కూడా సద్వినియోగం చేసుకోవచ్చునని అమృత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్ బాబూరావు, ఎండి-ఛెస్ట్ తెలిపారు.



## 'ప్లాటినమ్' ఆభరణాలతో వాలెంటైన్స్ డే జరుపుకోండి

**హైదరాబాద్, ఫిబ్రవరి 2024:**

'వాలెంటైన్స్ డే' ప్రేమలో ఉన్నవారికి, తమ భాగస్వామి పట్ల ప్రేమను వ్యక్తం చేయాలనుకునే వారికి ఒక ప్రత్యేకమైన రోజు. ఈరోజును ప్రత్యేకంగా జరుపుకునేందుకు చాలామంది ప్రణాళికలు రచిస్తూ ఉంటారు. ఈ ప్రత్యేకమైన రోజును జరుపుకునేందుకు 'ప్లాటినమ్' కంటే మెరుగైనది ఏమైనా ఉంటుందా? అంటే, లేదనే చెప్పొచ్చు. అందుకే ఈ వాలెంటైన్స్ డే ప్రేమకు చిరకాల చిహ్నం అయిన ప్లాటినమ్ తో జరుపుకోండి. ప్లాటినమ్ ఆభరణాలు ప్రేమ, ఆలోచనాత్మకతను సూచిస్తాయి. ప్రేమికుల రోజున మీ రిలేషన్ షిప్ ప్రయాణాన్ని ప్రత్యేక మైలురాయిగా భావించినా, ప్రియమైన వ్యక్తి పట్ల ప్రేమ, ప్రశంసలు వ్యక్తపరచాలని అనుకున్నా 'ప్లాటినమ్'తో కనెక్ట్ కావాల్సిందే. ఉంగరాలు, ప్రత్యేక వాలెంటైన్స్ పెండెంట్‌లు, గొలుసులు కలవు. వీటిలో నుంచి కావాల్సినవి ఎంచుకోవచ్చు. ప్లాటినమ్ శాశ్వతమైన సొగసు, తెల్లటి విలువైన లోహం మీ వాలెంటైన్స్ డే వేడుకలను ఎలివేట్ చేయడానికి అనువైన ఎంపిక అవుతుంది. ఇవి 95 శాతం స్వచ్ఛమైన ప్లాటినమ్ ఆభరణాలు, ప్రేమకు అంతిమ చిహ్నంగా నిలుస్తాయి. ఇవి నక్షత్రాల నుంచి పుట్టినవి. సహజంగా తెల్లని లోహం. ఒకరి వ్యక్తిత్వాన్ని గౌరవించడం, ఒకరి విజయాలలో సంతోషించడం, బాధ్యతలను సమానంగా పంచుకోవడం వంటి ఆధునిక విలువలపైన ప్రేమను సూచిస్తుంది.

## పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా

# పనిచేయాలి

- దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీకి అనుకూల పవనాలు
- ఈసారి 400 పార్లమెంటు స్థానాల మార్కు దాటడం ఖాయం
- బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కె.వి రంగాకిరణ్
- జిల్లా పార్టీ కార్యాలయంలో నూతన జిల్లా పదాధికారుల మొదటి సమావేశం
- పార్టీ శ్రేణులకు రంగా కిరణ్ దిశా నిర్దేశం



**కొత్తగూడెం, ఫిబ్రవరి07(కెరటం ప్రతినిధి)**

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీకి అనుకూల పవనాలు వీస్తున్నాయని, ఈసారి 400 పార్లమెంటు స్థానాల మార్కు దాటడం ఖాయమని, అందుకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై శ్రమించాలని పార్టీ శ్రేణులకు బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కేవీ రంగా కిరణ్ దిశా నిర్దేశం చేశారు. జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం నూతన జిల్లా పదాధికారుల మొదటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ అనుకూల పవనాలు విస్తున్నాయని, దేశవ్యాప్తంగా బిజెపి ఈసారి 400 పార్లమెంటు స్థానాల మార్కును దాటబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఖమ్మం, మహబూబాబాద్, పార్లమెంట్ నియోజకవర్గాలను ఈసారి బీజేపీ గెలవబోతుందని అన్నారు. పార్టీ శ్రేణులు అందరూ గావ్ ఛలో అభియాన్ కార్యక్రమంలో పాల్గొని పార్టీ నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని పిలుపునిచ్చారు.

కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలని దృష్టిలో ఉంచుకొని భారత్ రైస్ పేరుతో 1కెజి 29 రూపాయలకే బియ్యం భారత ప్రభుత్వానికి జిల్లా ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామ రాజు,మహబూబాద్ పార్లమెంట్ కన్వీనర్ ముస్కు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెరువు శ్రీనివాసరావు, తాటిపాముల ఐలయ్య, మడివి రవి,జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ రామచందర్ నాయక్, బిజ్జం శ్రీనివాస్ రెడ్డి,పసుమర్తి సతీష్, జిల్లా కార్యదర్శులు ముత్యాల వెంకటేశ్వర్లు, జిల్లా అధికార ప్రతినిదులు పోనిశెట్టి వెంకటేశ్వర్లు, దోమల మహేష్, స్టేట్ కౌన్సిల్ సభ్యులు కుంజా ధర్మా, కొలికపోగు ముసలయ్య, వివిధ మోర్చా జిల్లా అధ్యక్షులు బోడా సురేందర్ నాయక్, చిర్రా సరస్వతి, సలీం, అసెంబ్లీ కన్వీనర్లు,బలగాని గోపి కృష్ణ, భిక్షపతి, నరేంద్రబాబు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.





## బాల్కా సుమన్ బహిరంగ

# క్షమాపణ చెప్పాలి

### కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం

**కొత్తగూడెం, ఫిబ్రవరి07(కెరటం ప్రతినిధి)**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని చెప్పుతో కొడతానంటూ చెప్పు చూపించిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చర్యలను ఖండిస్తున్నాం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాదం మండిపడ్డారు. బుధవారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. బాల్క సుమన్ క్షమాపణలు చెప్పాలని, లేకుంటే రోడ్లపైన తిరగనివ్వమన్నారు. బీఆర్ఎస్ అవినీతిపై చర్చను పక్కదారి పట్టించేందుకే రేవంత్ రెడ్డిపై బాల్క సుమన్ తో కేటీఆర్ అలాంటి వ్యాఖ్యలు చేయించారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు ఓడించినా బీఆర్ఎస్ నాయకులకు బుద్ధి రాలేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కారు కూతలు కూస్తే కారం పోసి కొడతామంటూ తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. ఒక నాయకుడై ఉండి రాష్ట్ర ముఖ్యమంత్రిపై పరుష పదజాలంతో వ్యాఖ్యలు చేయడం బాల్క సుమన్‌కు తగదన్నారు. మాటలు మర్యాదగా రానివ్వాలని లేదంటే ఒళ్ళు పగలడం కాయమని తీవ్ర హెచ్చరికలు చేశారు. వెంటనే రేవంత్ రెడ్డికి బాల్క సుమన్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీసీలు అధ్యక్షులు షేక్ మదార్ సాహెబ్, నియోజకవర్గ కన్వీనర్ బషీరుద్దీన్, ఎస్సీ సెల్ అధ్యక్షులు జాడి రాంబాబు, ఎస్టీ సెల్ అధ్యక్షులు యలం బుజ్జిబాబు, బీసీ సెల్ అధ్యక్షులు పోనగంటి సమ్మయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కొమరం రమేష్, సోషల్ మీడియా అధ్యక్షులు తాళ్లూరు కాంతారావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండేరు పుల్లయ్య, ఉడుముల లక్ష్మారెడ్డి, కొమరం వెంకటేశ్వర్లు ,వారా శంకర్, గంగిరెడ్డి వెంకట రెడ్డి, ఆదినారాయణ,ఏట్టి కార్తీక్, వర్మ ,సల్లూరి రామచంద్రయ్య, నాగేష్, కాంగ్రెస్ కార్యకర్తలు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

